**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.06-05-2018.**

# పోలీస్‌స్టేషన్‌లలో మహిళా మిత్ర అవగాహనా సమావేశాలు

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు ప్రభుత్వం ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు "మహిళా మిత్ర" పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాలన్ని రాష్ట్రంలోనే ప్రప్రధమంగా ది.25.01.2017న ఏర్పాటు చేసిన విషయం విధితమే. సమస్యల వద్దకే పోలీస్ అనే నినాధంతో ఈ విభాగం పనిచేస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడం, మహిళా హక్కులను కాపాడి, వారికి పూర్తి భరోసా, భద్రత కల్పించి ఆత్మస్థైర్యాన్ని అందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించి వాటిని అమలు చేయడం జరుగుతోంది. ప్రతి పోలీస్‌స్టేషన్ ఏరియాలో మహిళామిత్ర కమిటీలు ఏర్పాటు చేసి తద్వారా ఆ ఏరియాలోని మహిళా సమస్యలను గుర్తించి వాటిని ఆ కమిటీల ద్వారానే పరిష్కార మార్గాలు చూపించి పలు సమస్యలను క్షేత్ర స్థాయిలో సమాజంలోని మహిళల చేత పరిష్కరింప చేయడానికి కృషి చేస్తుంది.

మహిళా మిత్రను ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు మహిళల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళ మిత్ర సభ్యులందరికి వివిధ అంశాలు మరియు మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు చేసిన చట్టాలు, వాటిని మెరుగైన రీతిలో ఏవిధంగా ఉపయోగించి సమస్యలలో ఉన్న మహిళలను మంచిచేయాలో అనే అంశలపై అవగాహనా సమావేశాలు నిర్వహించడం జరుగుతోంది. అలాగే విజయవాడ సిటీలో ఉన్న కళాశాలల్లో మహిళా మిత్ర బృందాలను ఏర్పాటు చేసి ఇందులో అధ్యాపకులను మరియు విద్యార్ధులను భాగస్వామ్యం చేయడం జరిగింది. భవిష్యత్తులో మహిళా మిత్ర కమిటీలు సమస్యల పరిష్కారం కోసమే కాకుండా, మహిళలకు మహిళా సాధికారత కోసం కృషి చేయడం జరుగుతోంది. ఈ కమిటీలు మహిళలు పని చేసే ప్రతి చోట ఏర్పాటు చేసి, వారికి ఎదురయ్యే ఇబ్బందులను సత్వరమే పరిష్కారించేందుకు కృషి జరుగుతుంది.

ఇప్పటికే నగరంలో మహిళల సమస్యల పరిష్కారం కోసం విజయవాడ పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు ప్రజల్లో ఆలోచన మొదలై చాలా వరకు అవగాహన వచ్చింది. నాగరికత మరియు నేరరహిత సమాజ స్థాపననే ధ్యేయంగా ప్రజలను బాగస్వాములుగా చేస్తూ , మహిళా మిత్ర మరియు మహిళా రక్షక్‌ల ద్వారా విజయవాడ నగర పోలీసు శాఖ పురోగతి సాధించే దిశగా ముందుకు వెళుతుంది.

*(మిగతా 2వ పేజీలో ...)*

ఈ నేపథ్యంలో ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో జరిగిన కొన్ని సంఘటనలను పరిగణలోకి తీసుకుని మహిళా మిత్ర ద్వారా మహిళలను సంఘటితంగా చైతన్యవంత చేయడానికి అదే విధంగా భవిష్యత్ కార్యచరణ, దిశా నిర్ధేశం నిమిత్తం విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్‌లలో ది. 6. 5. 18న మహిళా మిత్ర సమావేశాలు నిర్వహించడం జరిగింది.

మహిళా మిత్ర సభ్యులు అదే విధంగా మహిళా మిత్ర కోఆర్డినేటర్లు మరియు సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశాల్లో మహిళా మిత్ర ద్వారా ఇప్పటి వరకు పరిష్కరించిన మహిళా సంబంధిత సమస్యలు మరియు భష్యత్ కార్యచరణపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో మహిళా మిత్ర ద్వారాఈ మధ్య కాలంలో చిన్నారులు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వాటిని కట్టడి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, మహిళా వేధింపులు, కొన్ని సంఘటనల్లో బాధిత మహిళలను తిరిగి సమాజంలో ఏవిధంగా కలపాలి, వారికి అందిస్తున్న సహాయ సహకారాలు, మహిళా సంబంధత చట్టాలు, న్యాయస్థానాల్లో కేసుల ట్రయల్స్ తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది. అలాగే చిన్న వయస్సులో బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా అరికట్టడం, ఛైల్డ్ సెక్సువల్ అభ్యుస్, సమాజంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.

సమావేశానికి హాజరైన మహిళా మిత్ర సభ్యులు మాట్లాడుతూ... మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు సమూలంగా రూపుమాపాలంటే మహిళలందరూ సంఘటితం కావాలని, చిన్నవయస్సు నుండి పిల్లలకు అలాగే పాఠశాల స్థాయి నుండి ఉత్తమ ప్రమాణాలు, ఉన్నత విలువల గురించి, మానవ సంబంధాలు, సమాజంలో స్త్రీ ఔన్నత్యం మరియు ప్రాధాన్యత గురించి, మంచి, చెడుల గురించి బోదనా తరగతులు నిర్వహించి అవగాహన కలిగించాలని వాటి ఆవశ్యకత ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

మాచవరం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన మహిళా మిత్ర కార్యక్రమంలో లా & ఆర్డర్ డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 ఇన్‌చార్జ్ డిసిపి శ్రీ నవాబ్‌జాన్, సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ సత్యానందం, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ శ్రీనివాసరావు మరియు మహిళా మిత్ర సభ్యులు, మహిళా మిత్ర కోఆర్డినేటర్లు, సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్. హెచ్. ఓ. లు, ఎస్. ఐ. లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--